ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

మంచిర్యాల జిల్లా వార్తలు

5

శుక్రవారం 24 మే 2024



నేడు పాలిసెట్

బెల్లంపల్లి, మే 23 : పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశానికి శుక్రవారం పాలిసెట్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్ష ఉంటుందన్నారు. పాలిసెట్ పరీక్ష రాసే విద్యార్థులు పరీక్ష కేంద్రానికి గంట ముందు చేరుకోవాలని సూచించారు.

దొడ్డు రకం ధాన్యానికి బోనస్ ఇవ్వాలి



మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

తాండూర్, మే 23: రైతులు పండించిన దొడ్డు రకం ధాన్యానికి ప్రభుత్వం రూ.500 బోనస్ చెల్లించాలని సీపీఎం మండల కార్యదర్శి దాగం రాజారాం అన్నారు. గురువారం గోపాల్‌నగరంలో కల్లాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో అన్ని రకాల ధాన్యానికి బోనస్ ఇస్తామని ప్రకటించి ఇప్పుడు సన్నరకం వడ్లకు మాత్రమే ఇస్తామని చెప్పడం రైతులను మోసం చేయడమేనని తెలిపారు. వెంటనే అన్ని రకాల వడ్లకు బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళనలు చేస్తామన్నారు. వేల్పుల శంకర్, దుర్గం నానయ్య, రాజేశం పాల్గొన్నారు.

విద్యార్థులకు షీ టీంపై అవగాహన



షీ టీంపై అవగాహన కల్పించిన సభ్యులు

నస్పూర్, మే 23: పట్టణంలోని సేవా భవన్‌లో గురువారం షీటీం సభ్యులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు షీటీం విధుల నిర్వహణ గురించి వివరించారు. షీటీం సభ్యులు మాట్లాడుతూ మహిళలకు ఏదైన సమస్య వచ్చినట్లయితే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ నేరాలు జరిగినప్పుడు హెల్ప్‌లైన్ 1930కి సమాచారం ఇవ్వాలన్నారు. మహిళలను, బాలికలను వేధింపులకు గురి చేస్తే షీటీం నంబరు 6303923700 సంప్రదించాలన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100కు ఫిర్యాదు చేయాలన్నారు. ఫిర్యాదులు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. కానిస్టేబుల్ సతీష్, జ్యోతిలతోపాటు కరాటే మాస్టర్ పోచంపల్లి వెంకటేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫాం, పుస్తకాలు అందించాలి



మాట్లాడుతున్న డీఈవో యాదయ్య

ఏసీసీ, మే 23: పాఠశాలలు పునఃప్రారంభమయ్యేలోపే విద్యార్థులకు అవసరమైన యూనిఫాం, పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు పూర్తిస్థాయిలో అందించాలని డీఈవో యాదయ్య అన్నారు. గురువారం జిల్లా సైన్స్ కేంద్రంలో మండలాల విద్యాశాఖ అధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. డీఈవో మాట్లాడుతూ ప్రతీ విద్యార్థికి అందేలా సమన్వయంతో పనిచేయాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల పనుల పురోగతిని రోజువారీగా కాంప్లెక్స్, మండలం వారీగా సమీక్ష చేస్తూ పనులు గడువులోగా పూర్తయ్యేలా కృషి చేయాలన్నారు. సమగ్ర శిక్ష కోఆర్డినేటర్‌లు చౌదరి, శ్రీనివాస్, యశోధర, సత్యనారాయణ మూర్తి, ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

బీసీ కులగణన చేసి రిజర్వేషన్లు పెంచాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న బీసీ సంఘాల నాయకులు

భీమారం, మే 23: ప్రభుత్వం బీసీ కుల గణన చేపట్టాలని, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్‌లను పెంచాలని గురువారం బీసీ కుల సంఘాల నాయకులు తహసీల్దార్ సదానందంకు వినతిపత్రం అందించారు. నాయకులు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ పేరిట అధికారంలోకి వస్తే కులగణన చేస్తామని చెప్పి మరచిపోయిందన్నారు. బీసీ రిజర్వేషన్‌లను 42 శాతం పెంచి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని సూచించారు. నాయకులు వడ్డేపల్లి మనోహర్, నీరటి రాజన్న, వేముల మల్లేష్, వెంకటేశ్వర్‌లు, రమేష్, వంశీ, నరహరి పాల్గొన్నారు.

సాగుకు సిద్ధం

- వానాకాలం పంటల ప్రణాళిక ఖరారు
- జిల్లాలో 3.42 లక్షల ఎకరాల్లో సాగు అంచనా
- విత్తనాలు, ఎరువులకు ప్రతిపాదనలు
- వర్షాలు కురుస్తుండటంతో మొదలైన దుక్కులు
- మే ఆఖరు వారంలో పత్తి విత్తనాలు వేసేందుకు రెడీ



నెన్నెల, మే 23: ఈ ఏడాది వానాకాలం పంటల సాగుకు వ్యవసాయ శాఖ అధికారులు ప్రణాళిక సిద్ధంచేశారు. జిల్లాలో వానాకాలం సీజన్‌లో సాగు విస్తీర్ణం పెరగనుంది. గతేడాది 3,35,517 ఎకరాల్లో వివిధ పంటలు సాగు కాగా.. ఈ సారి జిల్లా వ్యాప్తంగా సాగు విస్తీర్ణం 3.42 లక్షల ఎక రాలకు పెంగుతుందని అంచనా వేశారు. 40,454 క్వింటాళ్ల రాయితీ విత్తనాలు, 1,18,997 టన్నుల ఎరువులు అవసరంగా గుర్తించారు. కావాల్సిన ఎరువుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. రూ. 1970 కోట్లు పంట రుణ పరిమితిగా నిర్ణయించారు.

సన్నాహక పనులు జోరు

వానాకాలం సీజన్ కోసం రైతులు సన్నద్ధమయ్యారు. అడపాదడపా వర్షాలు కురుస్తుండటంతో సాగు పనులు మొదలవుతున్నాయి. ఇన్నాళ్లు దుక్కిదున్నే పనులు మొదలయ్యాయి. శుభ్రం చేసుకున్న చేలు, పొలాల్లో సేంద్రియ ఎరువులను చల్లుకుంటున్నారు. వరి పొలాల్లో పచ్చి రొట్ట ఎరువుల కోసం జనుము, జీలుగ విత్తనాలు చల్లుకునేందుకు కల్టివేటర్‌తో దున్నుకుంటున్నారు. పత్తి, వరి విత్తనాలు ఎరువులు, కొనుగోలు చేసి పెట్టుకుంటున్నారు. వర్షాలు కురిస్తే మే ఆఖరు వారంలో పత్తి విత్తనాలు వేయడం ప్రారంభిస్తామని రైతులంటున్నారు. పొడి దుక్కుల్లో విత్తనాలు వేసుకుంటే తొలకరి జల్లులకే మొలుస్తాయని రైతులు పేర్కొన్నారు.

అందుబాటులో విత్తనాలు..

జిల్లాలో అవసరమైన విత్తనాల కోసం అధికారులు అంచనాలు రూపొందించారు. వివిధ పంటల విత్తనాలు మొత్తం 34,967 క్వింటాళ్లు అవ సరంగా గుర్తించారు. పత్తి 3,78,305 ప్యాకెట్లు, వరి 34,854 క్వింటాళ్లు, పెసర 23 క్వింటాళ్లు, కందులు 62 క్వింటాళ్లు, మక్కలు 24 క్వింటాళ్లు అవసరం అవతాయని అంచనాకు వచ్చారు. జిల్లాలో 80 శాతం రైతులు వరిలో సన్నాలైన సూపర్ ఫైన్ రకాలనే పండిస్తారు. దొడ్డు రకాలతో పాటు, బతుకమ్మ లాంటి సన్నాల విత్తనాలను ప్రభుత్వం సబ్సిడీపై అందజేస్తోంది. పచ్చిరొట్ట విత్తనాలు 60 శాతం రాయితీపై అందుబాటులో ఉన్నాయి. ఈ పాటికే జీలుగ, జనుము విత్తనాలను కావాల్సిన వారికి వ్యవసాయ శాఖ అధికారులు పంపిణీ చేస్తున్నారు.

ఎరువుల అవసరం ఇలా

వానాకాలం పంటలకు జిల్లాకు 1,18,947 మెట్రిక్ టన్నుల ఎరువుల వినియోగం ఉంటుందని అంచనా వేశారు. యూరియా 41,661 మెట్రిక్ టన్నులు, డీఏపీ 21,901 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 38,504 మెట్రిక్ టన్నులు, మ్యూరేట్ ఆఫ్ పొటాష్ 9,623 మెట్రిక్ టన్నులు, ఎస్ఎస్‌పీ 5,476 మెట్రిక్ టన్నులు, జింక్ సల్ఫేట్ 1,832 మెట్రిక్ టన్నులకు ఇండెంట్‌లు పెట్టారు. సీజన్‌లో ఎరువుల కొరత లేకుండా ఇప్పటి నుంచే గ్రామాలకు ఎరువులను తరలిస్తున్నారు. నానో ఫర్టిలైజర్స్ వినియోగం పెరిగేలా అధికారులు గ్రామాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయనున్నారు. ద్రవ రూపంలో వస్తున్న నానో ఎరువులతో తక్కువ ఖర్చుతో ఎక్కువ విస్తీర్ణంలో చల్లుకోవచ్చని అధికారులు అంటున్నారు.

వరి, పత్తి.. ప్రధాన పంటలు

జిల్లాలో వానకాలంలో వరి, పత్తి ఎక్కువగా సాగు చేస్తారు. బెల్లంపల్లి, భీమిని, చెన్నూరు, మంచిర్యాల వ్యవసాయ డివిజన్‌లలో 3,42,895 ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేస్తారని అంచనాకొచ్చారు. వరి 1,61,958 ఎకరా లు, పత్తి 1,62,094 ఎకరాలు, పెసర 231 ఎకరాలు, కందులు 1,787 ఎకరాలు, మక్క 413 ఎకరాలు, ఇతర పంటలు 16,351 ఎకరాల్లో సాగవుతాయని అంచనాలు రూపొందించారు. సీజన్‌లో వరి పంట అంచనాలకు మించి సాగయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం వరికి క్వింటాలుకు రూ.500 బోనస్‌గా ఇస్తామని ప్రకటించడంతో వరి సాగు చేసేందుకు రైతులు ఆసక్తి చూపిస్తున్నారు. ప్రస్తుత మార్కెట్ ధరకు అదనంగా మరో రూ. 500లు బోనస్‌గా కలిస్తే గిట్టుబాటు అవుతుందని అంటున్నారు. వరికి బదులు అంతర్జాతీయ మార్కెట్లో పత్తికి ఉన్న డిమాండ్ దృష్ట్యా పత్తి పంట వేయాలని అధికారులు సూచిస్తున్నారు.

ఉపాధిహామీ పనులు సక్రమంగా నిర్వహించాలి



జైపూర్‌లో సెగ్రిగేషన్ షెడ్‌ను పరిశీలిస్తున్న రూరల్ డెవలప్‌మెంట్ కమిషనర్, భీమారంలో కూలీలతో మాట్లాడుతున్న కమిషనర్

చెన్నూరు, మే 23: ఉపాధిహామీ పనులు సక్రమంగా నిర్వహించాలని గ్రామీణ ఉపాధిహామీ స్పెషల్ కమిషనర్ షఫియుల్లా అన్నారు. గురువారం బావురావుపేటలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడారు. కూలీలకు రోజు రూ.300, వంద రోజులు పనులు కల్పిస్తున్నామన్నారు. కూలీలకు నీడ, నీరు, మెడికల్ కిట్‌లు అందుబాటులో ఉంచాలని కార్యదర్శిని ఆదేశించారు. రోడ్డు సౌకర్యం లేని ప్రాంతాల్లో రెండు కిలోమీటర్లు సీసీ రోడ్డు అనుమతి తీసుకుని వేయాలని ఎంపీడీవోను ఆదేశించారు. నర్సరీని పరిశీలించి ప్రతీ ఇంటికి మొక్కలను అందజేయాలని సూచించారు. అడిషనల్ డీఆర్‌డీవో దత్తరావు, ఎంపీడీవో మోహన్, ఏపీవో గంగాభవాణీ ఉన్నారు.

భీమారం: చెరువు మట్టి పొలాలకు తరలించడం యోగ్యమైనదని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎన్ఆర్ఈజీఎస్ స్పెషల్ కమిషనర్ షఫియుల్లా పేర్కొన్నారు. కొత్త చెరువు వద్ద ఉపాధి పనులు, నర్సరీని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ చెరువుల్లో పూడిక తీసిన మట్టిని పొలాల్లో రైతులు వినియోగిస్తే భూమి సారవంతంగా తయారవుతుందన్నారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున ఉదయం 10 గంటలలోగా కూలీలు పనులను పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈజీఎస్ పనులు సక్రమంగా నిర్వహించేందుకు కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది కృషి చేయాలని, రికార్డుల్లో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూసుకోవాలన్నారు. కొందరు కూలీలు తమకు సక్రమంగా డబ్బులు రావడం లేదని తెలియజేయడంతో వెంటనే చెల్లించేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఎంపీడీవో రాథోడ్ రాధ, డీఆర్‌డీవో కిషన్, డీపీవో వెంకటేశ్వర్‌లు, అడిషనల్ డీఆర్‌డీవో దత్తరాం, డీఎల్‌పీవో ధర్మరాణి, ఎంపీవో శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్, ఏపీవో జీనత్ బేగం, టీఏ శ్రీనివాస్,ఎఫ్ఏ బన్సలాల్ పాల్గొన్నారు.

సెగ్రిగేషన్ షెడ్లను వినియోగంలోకి తేవాలి

జైపూర్: గ్రామపంచాయతీల్లో ఏర్పాటు చేసిన సెగ్రిగేషన్ షెడ్‌లను వినియోగంలోకి తేవాలని రూరల్ డెవలప్‌మెంట్ కమిషనర్ షఫియుల్లా పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సెగ్రిగేషన్ షెడ్‌లను సందర్శించారు. ఆయన మాట్లాడుతూ కంపోస్టు పిట్‌లో వానపాములు ఉండేలా చూడాలని సూచించారు. కంపోస్టు ఎరువు తయారీ ప్రక్రియను నిరంతరం కొనసాగించాలని, ఎరువును మొక్కలకు వినియోగించాలని సూచించారు. గ్రామాల్లో ముమ్మరంగా పారిశుధ్య పనులను నిర్వహిస్తూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్లాస్టిక్, చెత్తాచెదారం రోడ్లపై లేకుండా చూడాలన్నారు. అడిషనల్ డీఆర్‌డీవో భుజంగరావు, డీపీవో వెంకటేశ్వర్‌రావు, ఎంపీడీవో సత్యనారాయణ, కార్యదర్శి ఉదయ్‌లు ఉన్నారు.

ధాన్యం తరలింపు ప్రక్రియను వేగవంతం చేయాలి

సమావేశంలో కలెక్టర్ బదావత్ సంతోష్



మాట్లాడుతున్న కలెక్టర్ బదావత్ సంతోష్

మంచిర్యాల కలెక్టరేట్, మే 23: కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని రైస్‌మిల్లులకు తరలింపు ప్రక్రియ వేగవంతం చేయాలని కలెక్టర్ బదావత్ సంతోష్ పేర్కొన్నారు. గురువారం కలెక్టర్ చాంబర్‌లో అదనపు కలెక్టర్ మోతిలాల్, ఇన్‌చార్జి జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి హరికృష్ణతో కలిసి కొనుగోలు కేంద్రాల ఏడీలు, 3 సెక్టార్ల వాహనాల గుత్తేదారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతుల నుంచి నిబంధనల మేరకు కొనుగోలు చేయాలని తెలిపారు.

కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాగింగ్ అనంత రం రైసుమిల్లులకు సామర్థ్యం మేరకు తరలించాలని, లారీలు, డ్రైవర్ల సర్దుబాటుపై కాంట్రాక్టర్లు శ్రద్ధ తీసుకోవాలని, రవాణా కోసం వాహనాలను అద్దెకు తీసుకోవాలన్నారు. ట్యాబ్ ఎంట్రీల్లో అలసత్వం వహించినా, నిర్లక్ష్యంగా వ్యవహరించినా సంబంధిత వ్యక్తులపై ఎఫ్ఆర్ఐ నమోదు చేయడంతో పాటు బ్లాక్ లిస్టులో చేర్చుతామని తెలిపారు. సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

- **ఆఖరి గింజ వరకు కొనుగోలు చేస్తాం**

జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనల మేరకు రైతుల వద్ద నుంచి ఆఖరి గింజ వరకు కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 286 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 16308 మంది రైతుల నుంచి 1,08,782 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తి చేసి 132 కోట్ల 3 లక్షల రూపాయలను సంబంధిత రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు

స్ట్రాంగ్‌రూంలను పరిశీలించిన కలెక్టర్



హాజీపూర్, మే 23: ముల్కలలోని ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంలో గల స్ట్రాంగ్‌రూమ్ వద్ద భద్రత ఏర్పాట్లు, కంట్రోల్ రూమ్‌లను గురువారం కలెక్టర్ బదావత్ సంతోష్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ జూన్ 4న కౌంటింగ్ ఉంటుందని, ఈ క్రమంలో స్ట్రాంగ్‌రూంలలో ఈవీఎంల రక్షణకు పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేశామన్నారు. కంట్రోల్ రూం, మీడియా సెంటర్‌లను ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నామన్నారు. జూన్ 6 వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని తెలిపారు. పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బుద్ధ జయంతి

కాసిపేట, మే 23: దేవాపూర్‌లో బుద్ధ జయంతి వేడుకలను బుద్దిస్టు సొసైటీ ఆఫ్ ఇండియా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. బుద్ధుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సొసైటీ అధ్యక్షురాలు రజనీపాలేకర్ మాట్లాడుతూ బుద్ధుడి బోధనలు అందరికి ఆదర్శ ప్రాయమన్నారు. పల్లె మల్లయ్య, బాపు, చిన్న భీమయ్య, కిష్టయ్య, పాల్గొన్నారు.

బెల్లంపల్లి: సంఘమిత్ర ధ్యాన కేంద్రం ఆధ్వర్యంలో బుద్ధ పౌర్ణమి ఘనంగా నిర్వహించారు. శాకాహారం తీసుకోవడం వల్ల కలిగే లాభాలను తెలియజేస్తూ ధ్యాన కేంద్రం నుంచి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఏలేటి లక్ష్మణ్, లక్ష్మీ, శంకరయ్య, మనోహర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

లక్షెట్టిపేటరూరల్: పట్టణంలోని ఇటిక్యాలలో అంబేద్కర్ యువజన సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుద్ధుడి జయంతి నిర్వహించారు. బుద్ధుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘం పట్టణాధ్యక్షుడు తొగరు రాజు మాట్లాడుతూ ప్రజలు చెడు ప్రవర్తన, ఆలోచనలకు దూరంగా ఉంటూ బుద్ధుడి బోధనలను పాటించాలన్నారు. లింగన్న, రమేష్, మొగిలి, కిరణ్, సాయి, ఉదయ్, రాజశేఖర్, రమేష్, కండె మొగిలి, మహేష్, రాజ్‌కుమార్, సిద్దు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియ జేయునది ఏమనగా శ్రీమతి శ్రీ కామిడి మాధవి, భర్త : రాజిరెడ్డి, వృత్తి : బిజినెస్, నివాసము : నస్పూర్ కాలనీ, క్వార్టర్ నెం. 648, షిర్కె, జిల్లా : మంచిర్యాల, రిజిస్ట్రేషన్ జిల్లా : ఆదిలాబాద్, జిల్లా మరియు జిల్లా పరిషత్ మంచిర్యాల రెవెన్యూ మండలం, నస్పూర్ మున్సిపాలిటీ నస్పూర్ పరిధిలోని గల గ్రామము తీగలపహాడ్, కోడ్ నెం. 97కు చెందిన ఇంటి నివాస స్థల సర్వే నెం. 43లోని స్థల విస్తీర్ణం 242 చ.గ. లు దీనికి సరియగు చదరపుమీటర్లు 202.33 అగును. దీనికి గల పూర్తి హద్దులు : తూర్పు : 9 ఫీట్ల రోడ్, పడమర : 9 ఫీట్ల రోడ్, ఉత్తరం : సాయి సర్వయ్య గారి భూమి, దక్షిణం: బేర సత్యనారాయణ గారి భూమి.

పై స్థిరాస్తిని కామిడి మాధవి గారు పూర్తి హక్కుదారులుగా ఉండి నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచి: మంచిర్యాల వారి వద్ద తనఖ పెట్టుచున్నారు. పై స్థిరాస్తికి ఎవరికైనా ఎలాంటి ఆక్షేపణలు అభ్యంతరాలు ఉన్న యెడల ఈ ప్రకటన తేది నుండి (7) రోజులలో పూర్తి ...

9849331558

కూలీలకు రాగిజావ పంపిణీ

కాసిపేట, మే 23: గురువాపూర్, దుబ్బగూడెం, గుండ్లపాడ్ గ్రామాల్లో ఉపాధి కూలీలకు గురువారం స్థానిక గిరిజన సంఘం నాయకుడు పెంద్రం శంకర్ రాగిజావ అందజేశారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున కూలీలు ఉపశమనం పొందేందుకు రాగిజావ పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు.

సింగరేణిలో తగ్గుతున్న కార్మికులు

- గనులు మూతపడుతుండడంతో వలసబాట
- బోసిపోతున్న సింగరేణి ఏరియాలు
- ఉత్పత్తి మీదున్న శ్రద్ధ నియామకాలపై ఏదీ..?



మంచిర్యాల, మే 23 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో క్రమంగా కార్మికుల సంఖ్య తగ్గుతోంది. బొగ్గు గనులు, కార్మిక కుటుంబాలతో కళకళలాడిన సింగరేణి ప్రాంతం నేడు కార్మికులు లేక వెలవెలబోతున్నది. గనుల మూతతో ఇంతకాలం ఇక్కడ పనిచేసిన కార్మికులు ఇతర ప్రాంతాలకు వలస వెళ్తుండటంతో కొన్ని ఏరియాల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది.

39 వేలకు పడిపోయిన కార్మికుల సంఖ్య

ఒకప్పుడు లక్షా పై చిలుకు కార్మికులు పనిచేసిన సింగరేణిలో కాలక్రమేణ కార్మికుల సంఖ్య తగ్గుముఖం పడుతోంది. సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలలో కార్మికుల సంఖ్య 39 వేలకు పడిపోయింది. గడిచిన ఐదేళ్లలో కార్మికుల సంఖ్య తగ్గుముఖం పట్టగా, నియామకాలు చేపట్టకపోవడంతో సంస్థ మనుగడకు ప్రమాదం వాటిల్లే పరిస్థితులు నెలకొన్నాయి. జిల్లాలో శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి ఏరియాలు ఉన్నాయి. వీటి పరిధిలో ఐదేళ్ళ కిత్రం సుమారు 21వేల వరకు ఉన్న కార్మికుల సంఖ్య నేడు 14వేల పై చిలుకు కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు.

కొత్త గనుల ఊసేది...?

బొగ్గు ఉత్పత్తిపై సింగరేణి యాజమాన్యం చూపుతున్న శ్రద్ధ సంస్థ మనుగడపై చూపడం లేదనే అభిప్రాయాలు ఉన్నాయి. అండర్ గ్రౌండ్ గనులను క్రమంగా మూసి వేస్తున్న యాజమాన్యం, వాటి స్థానం లో ఓపెన్‌కాస్టు గనులను తెరపైకి తెస్తోంది. జిల్లాలోని మూడు ఏరి యాల్లో పలు అండర్ గ్రౌండ్ గనులు ఇప్పటికే మూత పడగా, కొన్ని చోట్లా ఓసీల పరిస్థితి అలాగే ఉంది. ఆర్కే-1, ఆర్కే-6, ఆర్కే న్యూటెక్, ఎస్ఆర్పీ-1, ఆర్కే-5 అండర్ గ్రౌండ్ గనులతోపాటు ఆర్కే ఓసీ కూడా రెండు సంవత్సరాల్లో మూతపడే పరిస్థితులు ఉన్నాయి. ఇవి మూ తపడితే కార్మికుల సంఖ్య మరింతగా తగ్గే అవకాశాలున్నాయి. ఈ ప్రాంతంలో మరో 40 సంవత్సరాలకు సరిపడా బొగ్గు నిల్వలు ఉండగానే యాజమాన్యం గనుల మూసివేత దిశగా అడుగులు వేస్తోంది.

మందమర్రి ప్రాంతంలో కొత్తగా కేకే6 అండర్ గ్రౌండ్ మైన్, శ్రావణపల్లి ఓసీ గనులు వచ్చే అవకాశాలున్నా యాజమాన్యం, ప్రభుత్వాల నిర్లక్ష్యవైఖరి వల్ల వాటి ఏర్పాటుకు మోక్షం లభించడం లేదు. రామకృష్ణాపూర్ ఓసీ మూతవేతకు సిద్ధంగా ఉండగా, దాని జీవితకాలం పెంచే అవకాశంపై దృష్టి సారించడం లేదు. ఆర్కే ఓసీ వద్ద షాఫ్ట్‌బ్లాక్ మైన్ ప్రారంభిస్తే జీవితకాలం పెరిగి ఉద్యోగావకాశాలు మెరుగుపడే అవకాశాలున్నాయి. ఓసీలలో 300 మీటర్ల లోనికి వెళ్లి బొగ్గును వెలికి తీసే టెక్నాలజీ ఉంది. అయితే కొత్తగూడెంలో షాఫ్ట్ బ్లాక్ మైనింగ్‌తో 700 మీటర్ల వరకు లోనికి వెళ్లే వెసలుబాటు ఉంది. అదేమాదిరిగా ఇక్కడి ఓసీలను కూడా షాఫ్ట్‌బ్లాక్ మైన్స్‌గా ఆధునీకీకరిస్తే మరో 300 నుంచి 400 మీటర్ల వరకు అదనపు తవ్వకాలు జరిపే అవకాశం ఏర్పడుతుంది. ఇందారం, ఎస్ఆర్పీ ఓసీల సామర్థ్యం మరింతగా పెంచే అవకాశాలను యాజమాన్యం పరిగణలోకి తీసుకోవాలనే అభిప్రా యాలున్నాయి. అండర్ గ్రౌండ్ మైన్‌లను ఓసీలుగా మార్చకుండా వాటి జీవితకాలం పెంచితే మరింతకాలం బొగ్గు ఉత్పత్తి సాధించే అవకాశాలు ఉన్నాయి.

నియామకాలపై శ్రద్ధ ఏది..?

ఒకప్పుడు సింగరేణిలో ఉద్యోగం చేసేందుకు వెనుకంజ వేసేవారు. బొగ్గు ఉత్పత్తి అవసరాలకు సంస్థ అప్పటి డైరెక్టర్ జీపీ రావు నేతృత్వం లో కార్మికుల సంఖ్య పెంచేందుకు కృషి చేశారు. కార్మికులకు పరుగు పందెం పోటీలు ఏర్పాటు చేసి నియామ కాల కు తెర తీశారు. అంతకు ముందు బరువు ఎత్తడం ద్వారా నియామకాలు చేపట్టేవారు. 1985 ప్రాంతంలో రన్నింగ్ ద్వారా ఏకకాలంలో సుమారు 40వేల నియామకాలు చేపట్టారు. ఉత్పత్తి పెరిగినప్పటికీ కార్మికుల సంఖ్య అధికంగా ఉందన్న నెపంతో యాజమాన్యం తగ్గించే పన్నాగం పన్నింది. గోల్డెన్ షేక్‌హ్యాండ్ పథకాన్ని తెరపైకి తేవడం ద్వారా సర్వీసు మిగిలి ఉండగానే కార్మికులను ముందస్తుగా ఉద్యోగాల్లో నుంచి తొలగించే ప్రక్రియకు నాంది పలికింది. అలా ప్రారంభమైన కార్మికుల ఏరివేత కారణంగా సింగరేణి వ్యాప్తంగా వారి సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది.

కొత్తగనులు ఏర్పాటు చేయాలి

వాసిరెడ్డి సీతారామయ్య, ఏఐటీయూసీ అధ్యక్షుడు

నాలుగు దశాబ్దాలపాటు ఈ ప్రాంతంలో బొగ్గు నిక్షేపాలు పుష్కలంగా ఉన్నాయి. బొగ్గు ఉత్పత్తికి ఎలాంటి కొరతలేదు. కొత్తగా అండర్ గ్రౌండ్ మైన్లు ఏర్పాటు చేయడం ద్వారా నియామకాలు చేపట్టి బొగ్గు తవ్వకాలు జరపాలి. ఈ దిశగా సింగరేణి యాజమాన్యం కృషి చేయాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కూడా ఈ విషయమై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

కావలెను

మంచిర్యాలలో మహేష్ (గ్రాఫిక్స్) పనిచేయుటకు ఫ్లెక్సి ప్రింటింగ్ లో అనుభవం ఉన్న ఫోటోషాప్ / కోరల్‌డ్రా డిజైనర్ వెంటనే కావలెను. సంప్ర : 9948159999

AJK-148593

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలు ప్రచురించేందుకు ఆంధ్రజ్యోతి సంస్థ తగిన జాగ్రత్తలు తీసుకుంటుంది. అయితే ప్రకటనలలోని అంశాల విషయంలో పాఠకులు తగిన జాగ్రత్తలు వహించాలి. ప్రకటనదారులతో జరిపే లావాదేవీలకు ఆంధ్రజ్యోతి యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

3+2 స్కీం కలదు

క్లాసిఫైడ్ ప్రకటనలకు సంప్ర : మంచిర్యాల
సెల్: 99854 11038, 99854 03314

క్లాసిఫైడ్ ప్రకటనలకు సంప్ర : కాగజ్‌నగర్
సెల్: 99854 08147

రేపే బ్రహ్మాండమైన విడుదల
చిత్రంతో పునఃప్రారంభమవుతున్న థియేటర్స్
అన్ని థియేటర్లలో అడ్వాన్స్ బుకింగ్ ఇవ్వబడును



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.30,6.15,9.30
SVC సంగీత ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
SVC శివశక్తి ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30
భ్రమరాంబ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45
కోణార్క్ 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
శ్రీసాయిరాం 70ఎ/సి - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.00,10.30,1.00,3.30,6.00,8.30,11.00
ఎం.పి మాల్ - కాచిగూడ 10.50,1.50,4.50,7.50,10.50
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.50,1.45,4.40,7.35,10.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.30,10.00,1.05,1.20,4.05,4.25,7.00,7.15,10.00,10.25
జిఎస్ఎమ్ - మదీనగూడ 10.30,1.30,4.30,7.30,10.30
వెర్టెక్స్ సత్య - కవాడిగూడ 10.30,1.30,4.30,7.30,10.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.10,2.05,5.00,7.55,10.50

నేడే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70ఎంఎం - నారాయణగూడ 11.00,2.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.40am
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 5.35pm
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 2.05pm
PVR ఎస్2 నోమ - మల్లాపూర్ 7.10pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 5.05pm
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.05am
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.50am
సినీ ప్లానెట్ - కొంపల్లి 1.30pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.35pm
మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 12.10pm
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 11.35pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 1.35pm
ఎస్2 70 - వరంగల్ 9.10pm | వేణుమాల్ - నిజామాబాద్ 11.25am | శ్రీనివాస 70ఎంఎం - కరీంనగర్
LIGHTHOUSE CINE MAGIC 9246547212

నేడే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70ఎంఎం - నారాయణగూడ 6.00,9.00
వెంకటేశ్వర 70ఎంఎం - కీసర 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ సినీప్లెడ్ ఎ/సి - మూసాపేట్ 2.40pm
SRI LAKSHMI PICTURES RELEASE 9885291789

నేడే బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15
విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 7.40pm
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 5.05pm
PVR గలేరియా - పంజాగుట్ట 11.20am
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 4.50pm
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.40pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 12.00pm
INOX వెర్టెక్స్ సత్య - కవాడిగూడ 10.30pm
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.30pm
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 2.10pm
సినిమాస్ - బాలానగర్ 10.50pm
సినిమాస్ - చందానగర్ 10.50pm
CONTACT: 7799172022

విజయవంతమైన 2వ వారం



లక్ష్మీకళ సినీప్లెడ్ ఎ/సి - మూసాపేట్ 11.30am
NTR CINEMAS & RUSHIKESHWAR FILMS 9030161717, 9849076540

భక్తులతో కిటకిటలాడిన నరసింహుడి ఆలయం

ధర్మపురి, మే 23: ధర్మపురిక్షేత్రంలోని లక్ష్మీనరసింహస్వామి, అనుబంధ ఆలయాలు భక్తులతో గురువారం కిటకిటలాడాయి. వైశాఖ శుద్ధ పౌర్ణమి తోడుగా సెలవుదినాలు కావటంతో దూరప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు క్షేత్రానికి తరలివచ్చారు. గోదావరినదిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. లక్ష్మీనృసింహస్వామి, అనుబంధఆలయాలకుభక్తులు చేరుకున్నారు. అభిషేకాది పూజలు, కుంకుమ అర్చనలు, నిత్యకల్యాణం పూజలు చేయించారు. అందంగా పూలతో స్వామివారలను అలంకరణ చేశారు. ఆలయవేద పండితులు బొజ్జరమేష్‌శర్మ, సామవేదపండితులు ముత్యాల శర్మ మంత్రోచ్చరణల మధ్య అర్చకులు నిత్యపూజలు అభిషేకాది కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయాలు భక్తిగీతాలతో ప్రతిధ్వనించాయి. ఆలయఈవో సంకటాలశ్రీనివాస్ నేతృత్వంలోసిబ్బంది భక్తులకు సేవలు అందించారు. ఎండ తీవ్రతపై భక్తుల దాహార్తీ తీర్చడం కోసం ఆలయం పక్షాన చలివేంద్రాలు ఏర్పాటుచేశారు. ఆలయ సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్ కుమార్, వేదపారాయణదారు పాలెపు ప్రవీణ్‌కుమార్‌శర్మ, ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచారి, రమణాచారి, నరసింహమూర్తి, వేదపారాయణదారు పాలెపు ప్రవీణ్‌కుమార్‌శర్మ, అభిషేక్ పౌరోహితులు బొజ్జ సంతోష్‌కుమార్, సంపత్‌కుమార్, రాజగోపాల్, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడే బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.15,6.00,9.15
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 12.05pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.00am
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 11.00am
INOX వెర్టెక్స్ సత్య - కవాడిగూడ 2.00pm
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 5.10pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.15pm
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 11.15am
జె.పి.సినిమాస్ - చందానగర్ 4.35pm
SUCHIN CINEMAS THRO NTR CINEMAS 9030161717

నేడే బ్రహ్మాండమైన విడుదల



PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.35pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.05am
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 2.20pm
INOX వెర్టెక్స్ సత్య - కవాడిగూడ 11.15am
SKML MOTION PICTURES Through GANESH BHARI 9296509333

విజయవంతమైన 4వ వారం



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి 70ఎంఎం ఎ/సి - కొత్తపేట 11.15,2.30,6.15,9.45
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 3.15,10.45
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.30,1.15,4.20
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 2.00,10.40
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 4.45pm
PVR గలేరియా - పంజాగుట్ట 4.45pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 1.00,10.00
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 12.00pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 4.35,7.10
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 12.35,10.00
మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.00,8.10
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 2.00,7.50
మంత్రామాల్ - అత్తాపూర్ 2.00pm
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 11.00,1.50,7.55
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 7.30pm
సినీ ప్లానెట్ - కొంపల్లి 7.45pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.40pm
ఏషియన్ రాధిక - కాప్రా 4.30pm
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 4.20pm
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 7.35pm
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.30,1.15,10.15
మూవీటైమ్ - అమీర్‌పేట 4.30pm
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 1.45pm
టివోలి - సికింద్రాబాద్ 4.30pm
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట 6.30,9.40
మూవీమ్యాక్స్ - మౌలాలి 10.15,4.30,10.00
జె.పి.సినిమాస్ - చందానగర్ 7.45pm
GLOBAL CINEMAS LLP

ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

దండేపల్లి, మే 23: దండేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం నుంచి ఈనెల 31 వరకు జరిగే ఇంటర్మీడియేట్ సప్లిమెంటరీ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్ బి శోభ, డిపార్టుమెంటల్ అధికారి సాయికుమార్‌లు తెలిపారు. గురువారం ప్రభుత్వ కళాశాలలోని పరీక్షలకు సంబంధించిన హల్ టికెట్ నంబర్లు వేశారు. మొదటి సంవత్సరంలో 136, ద్వితీయ సంవత్సరం 238 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30వరకు పరీక్ష జరగనుంది. అరగంట ముందే పరీక్ష కేంద్రానికి హాల్ టిక్కెట్‌లతో విద్యార్థులు సకాలంలో చేరుకోవాలని వారు సూచించారు.

విద్యార్థికి సన్మానం



విద్యార్థిని సన్మానిస్తున్న నాయకులు

జన్నారం, మే 23 : పొనకల్ గ్రామానికి చెందిన మెరుగు అన్వేష్‌గౌడ్ గేట్ పరీక్షలో 181వ ర్యాంకు సాధించి ఐఐటీ బాంబేలో సీటు సాధించగా గురువారం పట్టణ కమిటీ నాయకులు ఆధ్వర్యంలో విద్యార్థిని సన్మానిం చారు. అన్వేష్‌గౌడ్‌ను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. పోడేటి సతీష్‌గౌడ్, నర్సాగౌడ్, రమేష్, వెంకటేశ్వర్‌గౌడ్, రమేష్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, గోపాల్‌రావు, శ్రీనివాస్‌గౌడ్ , సత్యగౌడ్ పాల్గొన్నారు.

అలరించిన కవి సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న కవులు

ఏసీసీ, మే 23: మంచిర్యాల పట్టణంలోని కవి , కళాకారుడు బోనగిరి రాజిరెడ్డి నివాసంలో గురువారం పౌర్ణమి సందర్భంగా కవి సమ్మేళనం నిర్వహించారు. కైతల ఎన్నీల పేరిట నిర్వహించిన సమ్మేళనంలో తెలుగు సినిగేయ సాహిత్యంపై కవి తుమ్మల లక్ష్మారెడ్డి ప్రసంగించారు. తెలం గాణ రచయిత జిల్లా వేదిక అధ్యక్షుడు తోకల రాజేశం, కవులు నాగవర్మ ముత్యం, బొలిశెట్టి నాగేంద్ర, చంద్రమౌళి వర్మ, అల్లాడి శ్రీనివాస్, జంబోజు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానం అభినందనీయం

ఏసీసీ, మే 23 : నేత్రదానం చేయడానికి ప్రతీ ఒక్కరు ముందుకు రావాలని సదాశయ ఫౌండేషన్ సభ్యులు అన్నారు. జిల్లా కేంద్రంలోని గోపాల్‌వాడకు చెందిన పీఈటీ గడికొప్పుల సదానందం ఇటీవల మృతిచెందగా ఆయన కళ్లను కుటుంబీకులు దానం చేశారు. గురువారం సదానందం ఇంటి వద్ద జరిగిన సంస్మరణ సభలో సదాశయ ఫౌండేషన్ సభ్యులు నూతి సురేష్‌కుమార్, రాంరెడ్డి, అవినాష్‌లు నేత్ర, అవయవ దానాల మీద అవగాహన కల్పించారు. అనంతరం సదానందం కుటుంబ సభ్యులకు ప్రశంసా పత్రం అందించారు. మల్యాల శ్రీపతి, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

రవ్వా శ్రీహరి జీవన సాఫల్య పురస్కారానికి నలిమెల ఎంపిక

● ఈ నెల 26న హైదరాబాద్‌లో ప్రదానం



డాక్టర్ నలిమెల భాస్కర్

కరీంనగర్ కల్చరల్, మే 23: ఆచార్య రవ్వాశ్రీహరి సంస్కృతాంధ్ర పరిషత్ ఆధ్వర్యంలో ఈనెల26న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, ఎన్‌టీఆర్ స్టేడియంలో జరిగే ఆచార్య రవ్వాశ్రీహరి జీవన సాఫల్య పురస్కారానికి తెలుగు భాషా సాహిత్యంలో విశేష పరిశోధనకు జిల్లా కేంద్రానికి చెందిన బహుభాషావేత్త, కేంద్రసాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ నలిమెల భాస్కర్ ఎంపికయ్యారు. ఈ మేరకు సమన్వయకర్త ప్రొఫెసర్ పిల్లలమర్రి రాములు, కార్యదర్శి డాక్టర్ అప్పం పాండయ్య ఒక ప్రకటనలో తెలిపారు. పురస్కారం కింద 50వేల రూపాయల నగదు బహుమతి అందించనున్నారు. ముఖ్య అతిథిగా పాట్నా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి, అతిథులుగా విశ్వనాథ సాహిత్య పీఠం అధ్యక్షుడు డాక్టర్ వెలిచాల కొండలరావు, పాత్రికేయుడు కె రామచంద్రమూర్తి, రిటైర్డ్ ప్రొఫెసర్ ఆచార్య కసిరెడ్డి వేంకటరెడ్డి, పూర్వ సంస్కృత శాఖాధ్యక్షుడు ఆచార్య ఎ రాములు, సాహితీ పరిశోధకుడు డాక్టర్ శ్రీరంగాచార్య, ఆంధ్రజ్యోతి దినపత్రిక సంపాదకులు డాక్టర్ కెశ్రీనివాస్, ఆయుర్వేదవైద్య పరిశోధకుడు డాక్టర్ భాగవతం రామారావు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్(యుఎస్‌ఏ) రవ్వారమేశ్ హాజరు కానుండగా ప్రొఫెసర్ కెయాదగిరి అధ్యక్షత వహించనున్నా రని పేర్కొన్నారు. సుమారు 14 భాషల్లో ప్రావీణ్యం సాధించిన వ్యక్తిగా, విశ్రాంత తెలుగు అధ్యాపకులుగా, నిత్య పరిశోధకులుగా ఉంటున్న కవి, రచయిత డాక్టర్‌భాస్కర్‌కు ఈ పురస్కారానికి ఎంపిక కావడంపట్ల ఉమ్మడిజిల్లాకు చెందిన కవులు, రచయితలు, సాహిత్యాభిమానులు అభినందనలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు.

విజయవంతమైన 4వ వారం



AMB ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.20,7.10
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.00pm
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 2.20pm
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 6.40pm
Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.50,5.05
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 4.50pm
Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 1.45,4.50
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.40pm
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.40pm
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 2.45,9.30
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.30pm
GLOBAL CINEMAS LLP

గూడెంలో భక్తుల రద్దీ



సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం ఆచరిస్తున్న భక్తులు

దండేపల్లి, మే 23: గూడెం సత్యనారాయణస్వామి దేవస్థానంలో గురువారం పౌర్ణమి జాతర జరిగింది. ఉదయం నుంచే పలు జిల్లాల నుంచి భక్తులు గూడెంగుట్టకు తరలివచ్చారు. ఆలయ సమీపంలోని గోదావరి నదిలో స్నానం ఆచరించారు. అనంతరం ఆలయంలో కుటుంబ సమేతంగా సత్యనారాయణస్వామి వ్రతాలు ఆచరించారు. భక్తులకు తీర్ధ ప్రసాదం, అన్నదానం నిర్వహించినట్లు ఈవో సంకటాల శ్రీనివాస్ తెలిపారు.

ఏసీసీ: మంచిర్యాల పట్టణంలోని గోదావరి నది తీరంలోని గౌతమేశ్వరాలయంలో పౌర్ణమి పురస్కరించుకుని సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. వాసవీయూత్‌క్లబ్ ఆధ్వర్యంలో 21జంటలతో వ్రతం జరిపించారు. అనంతరం బజ్జూరిశ్రీవాణిశ్రీనివాస్ దంపతుల ఆధ్వర్యంలో తీర్థప్రసాదాల వితరణ చేపట్టారు. శ్రీదేవి, శ్రీనివాస్,సాయివర్ధన్,ప్రవీణ్,మహేష్ పాల్గొన్నారు.

వైభవంగా చక్రస్నానం



స్వామి వారికి స్నానం చేయిస్తున్న పూజారులు

మందమర్రి టౌన్, మే 23: పట్టణంలోని వేంకటేశ్వర స్వామికల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం చక్ర స్నానాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయంలో నిర్మించిన కోనేరును జీఎం మనోహర్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదోరోజు పుష్కరి(కోనేరు)ను ప్రారంభించామన్నారు. ఐదురోజులుగా బ్రహ్మోత్సవాలకు పెద్దసంఖ్యలో ప్రజలు తరలివచ్చి స్వామివారి సేవలో పాల్గొన్నారన్నారు. అనంతరం స్వామి వారి విగ్రహాలను కోనేరులో చక్రస్నానం చేయించారు. ఈ కార్యక్రమానికి భక్తులు తరలివచ్చారు. జీఎం దంపతులతో పాటు ఎస్‌వోటు జీఎం, డీజీఎంలుప్రత్యేక పూజలుచేశారు.

జ్యోతిషంలో పీజీ డిప్లమో

బెల్లంపల్లి, మే 23: బెల్లంపల్లి ప్రభుత్వడిగ్రీ కళాశాలలో కామర్స్ అసిస్టెంట్‌ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న శంకర్ జ్యోతిష్యం, వాస్తులో పీజీడిప్లొమా సాధించారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో 2022-23విద్యా సంవత్సరంలో పీజీడిప్లొమాలో చేరారు. ఈయేడు ఏప్రిల్‌లో విడుదలైన ఫలితాల్లో ప్రథమశ్రేణిలోఉత్తీర్ణత సాధించారు. విశ్వవిద్యాలయంలో సోమవారం సాయంత్రం రిజిస్ట్రార్ బట్టు రమేష్‌చేతుల మీదుగాశంకర్‌సర్టిఫికెట్ అందుకున్నారు. శంకర్‌ను ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు అభినందించారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠినచర్యలు



గోడ ప్రతులను విడుదల చేస్తున్న డీఎంహెచ్‌వో, అధికారులు

మంచిర్యాల కలెక్టరేట్, మే 23: లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించినా, చేసుకోవాలని ప్రోత్సహించినా కఠినచర్యలు తప్పవని డీఎంహెచ్‌వో అనిత అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో వైద్యాధికారులతో జిల్లాస్థాయి అడ్వయిజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ జిల్లాలో 45 స్కానింగ్ ఆసుపత్రులు పనిచేస్తున్నాయని, 12 ఆసుపత్రులు రెన్యువల్ కోసం, 2 ఆసుపత్రులు కొత్తగా స్కానింగ్ సెంటర్ల మంజూరుకు నమోదు చేసుకోగా వివరాలను పరిశీలించి సర్టిఫికెట్ మంజూరుకు ఉన్నతాధికారులకు పంపించామని తెలిపారు. కళాశాలలో, శిక్షణ కేంద్రాల్లో దిశ కార్యక్రమాల్లో గ్రామపంచాయతీలో గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షల నిరోధంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. పుట్టబోయేది ఆడ, మగబిడ్డ అని అడగడం చట్టరీత్యా నేరమని తెలిసే విధంగా స్కానింగ్ సెంటర్లలో పోస్టర్లు ప్రదర్శించాలని తెలిపారు. గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడిన వారికి 3 సంవత్సరాల జైలుశిక్ష విధిస్తామనే అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘన చర్యలకు పాల్పడినట్లయితే 104కు ఫిర్యాదు చేయవచ్చని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. అనంతరం లింగ నిర్ధారణ పరీక్షల నిషేధానికి సంబంధించి గోడ ప్రతులను నోడల్ అధికారి నీరజ, వైద్యులు రాధిక, కోటేశ్వర్‌రావు, సుధాకర్, రాజ్‌కిరణ్, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు.

తప్పుడు కేసులు పెడితే భయపడేది లేదు



దివ్యను పరామర్శిస్తున్న బీజేపీ ఎంపీ అభ్యర్థి శ్రీనివాస్ గొమాసె

దండేపల్లి, మే 23: తప్పుడు కేసులు పెడితే బీజేపీ నాయకులు, కార్యకర్తలు భయపడరని పెద్దపల్లి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి శ్రీనివాస్ గొమాసె అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అధికార పార్టీ నాయకుల దాడిలో గాయపడిన మహిళ మోర్చా మండల అధ్యక్షురాలు అక్కల దివ్యను గురువారం చింతపల్లిలో పరామర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీకి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ నేతలు, కార్యకర్తలపై దాడులు చేస్తున్నారన్నారు. దాడి చేసి, తిరిగి ఆమెపైనే ఎస్సీ, ఎస్టీ తప్పుడు కేసులు పెట్టడం సరికాదన్నారు. కేసులకు తాము బయపడితే తెలంగాణలో నిలదొక్కుకునేవాళ్లమే కాదన్నారు. గోపతి రాజయ్య, శ్రీనివాస్, రవిగౌడ్, సురేందర్, రాకేష్, సంతోష్, కిషన్, మహేష్ పాల్గొన్నారు.

అమెరికాలో పీహెచ్‌డీ



తిరుపతి

నెన్నెల, మే 23: గుడిపేటకు చెందిన గిరిజన యువకుడు మాలోత్ తిరుపతి అమెరికాలో పీహెచ్‌డీ పూర్తి చేశాడు. జాన్స్ హాప్‌కిన్స్ యూనివర్సిటీ నుంచి సివిల్ ఇంజనీరింగ్‌లో డాక్టరేట్ స్వీకరించిన తిరుపతి థర్డ్ వేవ్స్ సిస్టమ్స్ రీసెర్చ్ మేనేజర్‌గా ఏడాదికి రూ.కోటి జీతంతో ప్లేస్‌మెంట్ పొందాడు. తల్లిదండ్రులు మాలోత్ రాంచందర్-శకుంతలను పలువురు అభినందించారు.

స్మారక క్రికెట్ టోర్నీ ప్రారంభం

జన్నారం, మే 23 : కవ్వాల పంచాయతీకి చెందిన అంజత్‌ఖాన్ ఇటీవల మరణించగా ఆయన జ్ఞాపకార్థం అతడి తమ్ముడు అక్రమ్‌ఖాన్ ఆధ్వర్యంలో అంజత్‌ఖాన్ స్మారక క్రికెట్ టోర్నమెంట్‌ను గురువారం కో ఆప్షన్ సభ్యుడు మున్వర్ ఆలీఖాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటి బహుమతి రూ.10116, రెండవ బహుమతి రూ.5016 అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సక్రునాయక్, తిరుపతి, శాకీర్, మహేష్,ఆలీఖాన్, అంజి, రవి తదితరులు పాల్గొన్నారు.

తునికాకు సేకరణలో గిరిజనులు



వేమనపల్లి, మే 23: వారం రోజుల నుంచి గిరిజనులు తునికాకు సేకరణలో నిమగ్నమయ్యారు. వేమనపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గిరిజనులు సమీప అడవుల్లోకి వెళ్లి తునికాకులను సేకరించి ఇంటికి వచ్చిన తర్వాత వాటిని ఆకులను కట్టలు కట్టి సమీప తునికాకు కల్లాల్లో విక్రయిస్తున్నారు. ఒక్క కట్టలో 50 ఆకులు పెట్టి రూ.3కు విక్రయిస్తున్నారు. పొద్దంతా పనిచేసినా వంద కట్టలకు పైగా సేకరించలేకపోతున్నామని కూలీలు తెలిపారు. ఒక్కో కట్టకు రూ. 5 చెల్లిస్తే తమకు శ్రమకు తగిన ఫలితం ఉండేదని కూలీలు తెలిపారు. కొందరు కల్లేదారులు గంపకట్టల పేరిట 1, 2 కట్టలు అధికంగా తీసుకుంటున్నారని కూలీలు వాపోతున్నారు. ప్రస్తుతం వేసవి కాలం కావడం పనులు ఏం లేకపోవడంతో తునికాకు సేకరణే ఒక పనిగా పెట్టుకున్నామని పేర్కొంటున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి



చిల్కు, గణేష్ (ఫైల్)

కాసిపేట, మే 23: దేవాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వెంకటాపూర్ శివారులో బుధవారం రాత్రి బైక్‌ను ట్రాక్టర్ ఢీకొన్న ఘటనలో కుర్రెఘడ్‌కు చెందిన పెంద్రం చిల్కు (55), కోట్నాక గణేష్ (24)లు మృతి చెందారు. కొండాపూర్‌యాప నుంచి బైక్‌పై చిల్కు, గణేష్‌లు కుర్రెఘడ్‌కు వెళ్తున్నారు. వెంకటాపూర్ శ్మశాన వాటిక సమీపంలో ట్రాక్టర్ ఎదురుగా వచ్చి బైక్‌ను ఢీకొట్టడంతో పెంద్రం చిల్కు అక్కడికక్కడే మృతిచెందగా గణేష్‌ను అంబులెన్స్‌లో మంచిర్యాలకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. సంఘటన స్థలాన్ని ఏసీపీ రవికుమార్, మందమర్రి సీఐ శశిధర్ రెడ్డిలు పరిశీలించారు. మృతదేహాలను పంచనామా అనంతరం కుటుంబీకులకు అందజేశారు. చిల్కుకు కుర్రెఘడ్‌లో దహన సంస్కారాలు చేయగా, గణేష్ మృతదేహన్ని కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం జముందార్‌లో అంత్యక్రియలు నిర్వహించారు. గణేష్‌కు గతేడాది మేలో కుర్రెఘడ్‌కు చెందిన యువతితో వివాహం జరగగా ఇక్కడే ఉంటూ వ్యవసాయ కూలీగా జీవిస్తున్నాడు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు ట్రాక్టర్ డ్రైవర్ జుగునక యశ్వంత్‌పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ పున్నంచంద్ తెలిపారు.

ప్రేమ విఫలమైందని యువకుడి ఆత్మహత్య



సంతోష్ మృతదేహం

బెల్లంపల్లి, మే 23: ప్రేమ విఫలమై యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని బుచ్చయ్యపల్లిలో చోటుచేసుకొంది. లక్సెట్టిపేట మండలం చందారం గ్రామానికి చెందిన దేశరాజుల సంతోష్ (28) హుస్నాబాద్‌లో డిప్లొమా చదివాడు. ఆ సమయంలో అక్కడి యువతితో పరిచయం ఏర్పడి ప్రేమగా మారింది. ఈ విషయం తల్లిదండ్రులకు తెలిపి అమ్మాయి తల్లిదండ్రులతో వివాహం చేయాలని కోరారు. తమ కూతురుకు ఇప్పుడే పెళ్లి చేయమని వారు చెప్పడంతో సంతోష్ ప్రేమ విఫలమైందని మనస్తాపానికి గురయ్యాడు. బుధవారం తల్లిదండ్రులతో కలిసి బెల్లంపల్లి మండలంలోని బుచ్చయ్యపల్లిలో ఉన్న అమ్మమ్మ ఇంటికి వచ్చాడు. ప్రేమ విఫలమైందని సంతోష్ బాధపడుతుండడంతో తల్లిదండ్రులు సర్దిచెప్పి పడుకొమ్మన్నారు. గురువారం ఉదయం గది తలుపులు తీయక పోవడంతో అనుమానంతో తలుపులు పగులగొట్టి చూడగా సంతోష్ ఉరి వేసుకుని కనిపించాడు. వెంటనే కిందకు దించి చూడగా అప్పటికే మృతి చెందాడు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తాళ్లగురిజాల ఎస్‌ఐ నరేష్ తెలిపారు.

భూతగాదాలో ఒకరిపై కేసు నమోదు

నెన్నెల, మే 23: గొళ్లపల్లి గ్రామానికి చెందిన చింత సురేష్‌పై గురువారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రసాద్ తెలిపారు. భూతగాదాలో అదే గ్రామానికి చెందిన ముదాం ఇందిరను సురేష్ దూషించి చంపుతానని బెదిరించాడని చెప్పారు. ఇద్దరి చేన్లు పక్కపక్కనే ఉండగా చుట్టు కంచె వేసే క్రమంలో గొడవ పడ్డారని పేర్కొన్నారు. ఇందిర ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వివరించారు.

ఫైర్‌సేఫ్టీ లేని కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

బెల్లంపల్లి, మే 23 : అగ్నిమాపక శాఖ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు ఐటీఐ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు గురువారం అగ్నిమాపక శాఖ అధికారి దేవేందర్‌కు వినతిపత్రం అందించారు. నాయకులు మాట్లాడుతూ బెల్లంపల్లిలోని సెయింట్ టూయిస్, ఆల్‌బర్ట్ ఐటీఐ కళాశాలలు, మందమర్రిలోని శ్రీసాయి ఐటీఐ కళాశాలలు అగ్నిమాపక శాఖ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయన్నారు. కనీసం కళాశాలల్లో ఫైర్ పరికరాలు లేవని, ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. చిప్పకుర్తి శ్రీనివాస్, చేరాల వంశీ, బచ్చలి అభిరామ్, ప్రసాద్, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

రూ.5కోట్లతో నాగమ్మ చెరువు కట్టపై విగ్రహాలు

● మాజీఎమ్మెల్యే కోనేరు కోనప్ప



సిర్పూర్(టి)లో పూజలు నిర్వహిస్తున్న మాజీఎమ్మెల్యే కోనేరు కోనప్ప దంపతులు



వాంకిడిలో పూజలు నిర్వహిస్తున్న అంబేద్కర్ సంఘం నాయకులు

సిర్పూర్(టి), మే 23: రూ.5కోట్లతో నాగమ్మచెరువు చెరువు కట్టపై అంబేద్కర్, కుమరంభీం, జ్యోతి బాపూలే విగ్రహాలను ఏర్పాటు చేయిస్తామని మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. బుధవారం బుద్ధ పూర్ణమి పురస్కరించుకుని అంబేద్కర్ భవనంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా నాగమ్మ చెరువులోని బుద్ధుడి విగ్రహం వరకు బాజాభజంత్రీలతో చేరుకున్నారు. అక్కడ దమ్మ గురువులు బంతేజీలతో కలిసి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌతమ బుద్ధుడు అందరివాడన్నారు. సమాజం శాంతియుతంగా ఉండాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్కతో మాట్లాడి రూ.5 కోట్లతో నాగమ్మచెరువు చెరువు కట్టపై అంబేద్కర్, కుమరంభీం, జ్యోతిబాపూలే విగ్రహాలను ఏర్పాటు చేయిస్తామన్నారు. శ్రీలంక దేశంలో బుద్ధుడు నాటిన చెట్టు మొక్కను అంబేద్కర్ విగ్రహం పక్కన నాటుతానని అన్నారు. తాను ఉన్నంతకాలం ఇక్కడ అభివృద్ధికి కృషిచేస్తానని అన్నారు. అనంతరం కోనప్ప సతీమణి రమాదేవి మహిళలకు సారె అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రావిశ్రీనివాస్, ఎంపీ పీలు సత్యనారాయణ, విశ్వనాథ్, మాజీఎంపీపీ సువర్ణ, ఎంపీటీసీ తుకారాం, అంబేద్కర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా బుద్ధ పౌర్ణిమ వేడుకలు

వాంకిడి: మండలంలోని వివిధగ్రామాల్లో బుధవారం బుద్ధపూర్ణిమ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా బుద్ధవిహార్, అంబేద్కర్ భవన్‌లో పంచశీల జెండాలను ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని జైత్వాన్ బుద్ధవిహార్‌లో బౌద్ధ మహాసభ అధ్యక్షుడు జయరాంపంచశీలజెండాను ఎగురవేశారు. బుద్ధవందనం, త్రిశరణపంచశీల వందనం చేసి ప్రత్యేకపూజలు నిర్వహించారు. బుద్ధుని బోధనాలను ఆచరిస్తూ మంచిమార్గంలో పయనించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఎస్‌ఐ జిల్లా అధ్య క్షుడు అశోక్, జయరాం, విజయ్, శ్యాంరావు, విలాస్, పాండు, సునీల్‌కుమార్, రోషన్ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలను సందర్శించిన విద్యుత్‌శాఖ ఎస్ఈ



ప్రిన్సిపాల్‌తో మాట్లాడుతున్న ఎస్ఈ

ఆసిఫాబాద్, మే 23: జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ వైద్యకళాశాలను విద్యుత్‌శాఖ ఎస్ఈ వాసుదేవ్ సదర్శించారు. కాలేజీకి సంబంధించిన సర్వీస్ కనెక్షన్, జనరేటర్‌ను పరిశీలించారు. అనంతరం ప్రిన్సిపాల్‌కు పలు సూచనలు చేశారు. ఆయనవెంట అసిస్టెంట్ డీఈ శ్రీనివాస్, అసిస్టెంట్ ఇంజనీర్ సదాశివ్ ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

వాంకిడి, మే 23: మండలంలోని ఖమాన గ్రామశివారులో బుధవారం రాత్రి జరిగిన రోడ్డుప్రమాదంలో ఓ మహిళ మృతిచెందినట్లు ఎస్సై సాగర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలప్రకారం కాగజ్‌నగర్ మండలం లైన్‌గూడ గ్రామానికి చెందిన సిడాం భీంరావు, అతని తల్లి సిడాం రుక్కుంబాయితో కలిసి వాంకిడి మండలంలోని బండకాస గ్రామంలో ఉన్న ఆలయానికి వెళ్లారు. పూజలు ముగించుకొని రాత్రిఇంటికి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా ఖమాన సమీపంలో రాంగ్ రూట్‌లో ఎదురుగా వస్తున్న బొలేరో వాహనం బైక్‌ను ఢీకొట్టింది. దీంతో బైక్‌పై ప్రయాణిస్తున్న రుకుంబాయికి తీవ్రగాయాలయ్యాయి. వెంటనే ఆమెను ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈమేరకు కేసునమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

నల్లబ్యాడ్జీలతో జర్నలిస్టుల నిరసన



కలెక్టరేట్ ఆవరణలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న జర్నలిస్టులు

ఆసిఫాబాద్, మే 23: కాగజ్‌నగర్ పట్టణంలో జర్నలిస్టు తిరుపతిపై దాడిచేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని ఆసిఫాబాద్ ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సురేష్, కృష్ణంరాజు, కాగజ్‌నగర్ ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సురేందర్‌రావు, తిరుమలచారి డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపి కలెక్టరేట్ ఏవోకు, ఎస్పీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టు తిరుపతిపై దాడిచేసిన వారినివెంటనే అరెస్టు చేయాలన్నారు. అధికారులు స్పందించకుంటే మరింత పోరాటానికి సిద్ధమవుతామన్నారు. కార్యక్రమంలో ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ మండలాల జర్నలిస్టులు పాల్గొన్నారు.

పత్తి విత్తనాలు కొనుగోలులో జాగ్రత్తలు పాటించాలి

వాంకిడి, మే 23: పత్తి విత్తనాలు కొనుగోలు చేసే సమ యంలో రైతులు జాగ్రత్తలు పాటించాలని వ్యవసాయాధికారి నిలయం కుమార్ పేర్కొన్నారు. ఒకే రకం విత్తనాలని ఎట్టి పరిస్థితుల్లోనూ కొనవద్దన్నారు. ఒక్కొక్క రకం పత్తి విత్తనం ఒక్కొక్క లక్షణంతో ఉంటుందన్నారు. వర్షాలు ఎక్కువ కురిసినప్పుడు తట్టుకునేవి కొన్నయితే బెట్ట పరిస్థితులను తట్టుకొనేవి కొన్ని, రసం పీల్చే పురుగులను తట్టుకొనేవి కొన్ని, తేలికపాటి భూములకు కొన్నిరకం పత్తి విత్తనాలు ఉంటా యన్నారు. పత్తి పంట వాతావరణ పరిస్థితులు యజమాన్య పద్ధతులపై ఆధారపడి ఉంటుందన్నారు. 10ప్యాకెట్ల కొనుగోలు చేస్తే వాటిలో మూడు నాలుగు రకాలను ఎంచుకోవాలన్నారు.

మొక్కలను సక్రమంగా పెంచాలి



నర్సరీని పరిశీలిస్తున్న డీఎల్‌పీవో సురేష్‌బాబు

దహెగాం, మే 23: హరితహారం నర్సరీల్లో మొక్కలను సక్రమంగా పెంచాలని డీఎల్‌పీవో సురేష్ బాబు అన్నారు. గురువారం మండలంలోని ఖర్జీ, గిరివెల్లి, చిన్నరాస్పెల్లి, గెర్రెగ్రామాల్లో నర్సరీలు, వైకుంఠ దామాలు, పల్లెప్రకృతి వనాలను ఆయన పరిశీలించారు. నర్సరీలలో మొక్కలకు సక్రమంగా నీటివసతి కల్పించాలన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు. గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట కార్యదర్శులు, ఎఫ్‌ఏలు ఉన్నారు.

సాఫ్ట్ బేస్‌బాల్ క్రీడాకారినికి సన్మానం



స్ఫూర్తిని సన్మానిస్తున్న ఆర్‌ఎంపీ, పీఎంపీలు

చింతలమానేపల్లి, మే 23: ఇటీవల నేపాల్‌లో జరిగిన భారత సాఫ్ట్ బేస్‌బాల్ పోటీల్లో భారతజట్టు తరపున పాల్గొని గోల్డ్‌మెడల్ సాధించిన మండలంలోని కర్జవెల్లి గ్రామానికి చెందిన అగాడి స్ఫూర్తిని గురువారం ఆర్‌ఎంపీ, పీఎంపీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు నానయ్య, రుషీశ్వర్, ఆర్‌ఎంపీ, పీఎంపీలు హరికృష్ణ, నారాయణ, శంకర్, పంచాక్షరి, హరి, అంజు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

లోతు దుక్కులతో ప్రయోజనాలెన్నో



బెజ్జూరు, మే 23: వర్షాకాలం పంటల సాగుకు వేసవిలోనే రైతులు దుక్కులు దున్నితే ప్రయోజనకరంగా ఉంటుంది. సాగులో వస్తున్న మార్పులు ఎప్పటికప్పుడు అనుసరిస్తే అధికదిగుబడులు సాధించవచ్చు. అయితే లోతు దుక్కితో అనేక ప్రయోజనాలున్నాయని అధికారులు సూచిస్తున్నారు. ఎక్కువ మంది రైతులు యాసంగి పంటల కోతలు పూర్తి కాగానే పొలాన్ని వదిలేస్తారు. వానాకాలంలో ఒకవర్షం పడగానే సాగుకు సిద్ధమవుతారు. వేసవిలో దుక్కులు దున్ని భూమిలో వేడి చల్లారిన తర్వాత విత్తనాలు విత్తితే ఆశించిన ప్రయోజనాలు ఉంటాయని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు.

లాభాలనేకం..

మే, జూన్ నెలలో కురిసే వర్షం జల్లులకు లోతుగా దుక్కులు దున్నడం వల్ల వర్షపు నీరు భూమిలోకి ఇంకి నాటిన విత్తనం ఏపుగా పెరుగుతుంది. వేసవిలో దుక్కులు దున్నితే కలుపు బెడద తగ్గించవచ్చు. భూమి పొరల్లో ఉన్న కీటకాలు, పంటలకు చీడ పీడలు ఆశించడానికి కారణమయ్యే సూక్ష్మ జీవులు నేలనుంచి బయటపడి తీవ్రతకు చనిపోతాయి. కొన్ని సంవత్సరాల క్రితం వానాకాలం సీజన్ ప్రారంభమయ్యే నాటికి ముందే పొలాలు దున్నేవారు. కానీ ప్రస్తుతం అవగాహన కొరవడటంతో రైతులు నష్టపోతున్నారు. నైరుతి రుతుపవనాలు రాగానే దుక్కులు సిద్ధం చేసి విత్తనాలు నాటుతున్నారు. ఫలితంగా మొలక శాతం తగ్గి విత్తనాలు సరిగ్గా మొలకెత్తడం లేదు.

అవగాహన పెంచుకోవాలి..
- రాజులనాయుడు,
వ్యవసాయ అధికారి

రైతులు పంటల సాగుపై అవగాహన పెంచుకోవాలి. ఒక వర్షం పడగానే విత్తనాలు వేస్తే మొలకశాతం తగ్గుతుంది. వేసవిలో లోతుగా దుక్కిదున్నితే ఎన్నో లాభాలు ఉంటాయి. ప్రతిసారి రైతులకు వేసవి దుక్కులపై అవగాహన కల్పిస్తున్నా కొంతమంది రైతులు వాటిని పాటించని కారణంగా దిగుబడిపై ప్రభావం కనిపిస్తోంది.

సామూహిక మరుగుదొడ్లు నిర్మించాలి

రెబ్బెన, మే 23: మండలకేంద్రంలో సామూహిక మరుగుదొడ్లు నిర్మించాలని డీవైఎఫ్‌ఐ జిల్లాఉపాధ్యక్షుడు చాపిడిపురుషోత్తం అన్నారు. గురువారం స్థానికంగా ఆయన మాట్లాడారు. వివిధ గ్రామాలనుంచి ప్రజలు నిత్యం మండల కేంద్రానికి వస్తుంటారని, మరుగుదొడ్లు లేకపోవటంతో అంతా ఇబ్బందులకు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మండలకేంద్రంలో సాముహిక మరుగుదొడ్లు నిర్మించాలని ఆయన కోరారు. సమావేశంలో ఉపాధ్యక్షుడు చల్లూరి కృష్ణ, జిల్లాకమిటీ సభ్యులు చాపిడి శివ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

సిర్పూర్(టి), మే 23: మండల కేంద్రంలోని ఎస్టీ హాస్టల్‌లో వంటమనిషిగా విధులు నిర్వహించే ఉద్యోగి రూప ఆరునెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతిచెందగా ఆమె కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే కోనేరుకోనప్ప పరామర్శించి సానుభూతి తెలిపారు. ఆయన వెంట నాయకులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కౌటాల, మే 23: సిర్పూర్(టి) మండలం పెద్దబండ నుంచి లోనవెల్లి సబ్‌స్టేషన్ వరకు 33కేవీ లైన్ మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 8.30నుంచి11.30 గంటల వరకు విద్యుత్‌సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ ఏడీఈ రాజేశ్వర్ తెలిపారు. సిర్పూర్(టి) మండలం లోనవెల్లి, కౌటాల, చింతల మానేపల్లి, బెజ్జూరు మండలాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలన్నారు.

రాయితీపై జీలుగ విత్తనాలు

బెజ్జూరు, మే 23: ప్రభుత్వం రైతుల కోసం 60శాతం రాయితీపై జీలుగ విత్తనాలు పంపిణీ చేస్తోందని వ్యవసాయాధికారి రాజులనాయుడు పేర్కొన్నారు. మండలంలో మూడుక్వింటాళ్ల జీలుగ విత్తనాలు అందు బాటులో ఉన్నాయని ఆసక్తిగల రైతులు సంప్రదించాలన్నారు. 30కిలోల బస్తా రెండున్నర ఎకరాలకు సరిపోతుందని దీనిధర రూ.1016 నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ధాన్యం కొనుగోళ్లలో జాప్యం లేకుండా చూడాలి

● కలెక్టర్ వెంకటేష్ దోత్రే



వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, మే 23: వరిధాన్యం కొనుగోళ్లలో జాప్యం లేకుండా చూడాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. అద నపు కలెక్టర్ దాసరివేణుతో కలిసి గురువారం ఆసిఫాబాద్ మండలం అప్పపల్లిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈనెల 30లోగా కొనుగోళ్లు పూర్తి చేయాలని సూచించారు. అనంతరం రైతులతో మాట్లాడారు. కొనుగోళ్లలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు వస్తే పరిష్కారం దిశగా కృషిచేస్తామని తెలిపారు. ధాన్యం కొనుగోళ్ల వివరాలపై నిర్వాహకులను ఆరా తీశారు. ఈనెల 30లోగా కొనుగోళ్లు పూర్తిచేయాలన్నారు. తూకంలో మోసాలు లేకుండా చూడాలన్నారు. రైతుల వారీగా కొనుగోళ్లు, సాగు విస్తీర్ణం, .ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు. రైతులకు ఇబ్బంది లేకుండా తాగునీరు, నీడ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున టార్పాలిన్‌లు, గన్నీ బ్యాగులు ఎల్లప్పుడు అందుబాటులో ఉంచుకోవాలని తెలి పారు. ధాన్యం తేమశాతంపై రైతులకు అవగాహన కల్పించాల న్నారు. ఆయనవెంట జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి నర్సింహారావు, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ వినోద్‌కుమార్, జిల్లా కోఆపరేటివ్ అధికారి రబ్బానీ, సిబ్బంది ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ వెంకటేశ్వరరావు

పెంచికలపేట, మే 23: మండలంలోని ఎల్కాపల్లి రైతు వేదికలో గురువారం తహసీల్దార్ వెంకటేశ్వరరావు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారులను నమ్మి రైతులు మోసపోవద్ద న్నారు. ఆయనవెంట ఆర్ఐ గోపాల్, ఏఈవో లావణ్య తదితరులు ఉన్నారు.

నకిలీ విత్తనాలతో అప్రమత్తంగా ఉండాలి

బెజ్జూరు, మే 23: అమాయక రైతులను ఆసరా చేసుకొని నకిలీ విత్తనాలు అంటగట్టే అవకాశం ఉందని రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏఈవో మీనా అన్నారు. గురువారం మండలంలోని పాపనపేట గ్రామంలో నకిలీ పత్తివిత్తనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వానాకాలం సీజన్ దగ్గర పడుతున్న నేపథ్యంలో అక్రమార్కులు రైతులకు నకిలీ విత్తనాలు అంటగట్టే అవకాశం ఉందని వీటిపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం అనుమతించిన ఫర్టిలైజర్ దుకాణాల్లో మాత్రమే విత్త నాలు కొనుగోలు చేసి రశీదులు పొందాలన్నారు.

నకిలీ విత్తనాలు అరికట్టేందుకు ప్రత్యేక నిఘా

పెంచికలపేట, మే 23: నకిలీ విత్తనాలు అరికట్టేందుకు పెంచికలపేట పోలీసుస్టేషన్ పరిధిలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు కాగజ్‌నగర్‌రూరల్ సీఐ అల్లం రాంబాబు తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ లైసెన్సులు లేకుండా దుకాణాలను నడిపినా, రికార్డు లను మెయిం టైన్ చేయకపోయినా, నకిలీవిత్తనాలను విక్రయించినా వారిపై కేసు నమోదుచేసి కఠినచర్యలు తీసుకుంటా మన్నారు. నకిలీ విత్తనాలు, లూజు విత్తనాలు, సరైన సమాచారం ప్రింట్‌చేయని ప్యాకెట్ విత్తనాలకు సంబం ధించి ఏదైనా సమాచారం ఉంటే నిర్భయంగా తెలియ పర్చాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

వడదెబ్బతో వృద్ధురాలి మృతి

కెరమెరి, మే 23: మండలంలోని కైరి నాయకపుగూడ గ్రామానికి చెందిన వృద్ధురాలు గుండి లక్ష్మీబాయి(60) గురువారం వడదెబ్బతో మృతిచెందింది. మృతురాలి కుమారుడు ఆనంద్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. లక్ష్మీబాయి రెండు రోజుల క్రితం వడదెబ్బకు గురికాగా వాంతులు, విరేచనాలతో బాధప డుతోంది. గురువారం తీవ్ర అస్వస్థతకు గురై మృతి చెందినట్లు తెలిపారు.

‘సన్నాల’ సాగుకే మొగ్గు



● రూ.500బోనస్ ఇస్తామనడంతో రైతుల ఆసక్తి
● జిల్లాలో 58వేల ఎకరాల్లో సాగు
● దొడ్డువడ్లకు కూడా ఇవ్వాలని డిమాండ్
● ఈ వానాకాలం నుంచే బోనస్

చింతలమానేపల్లి, మే 23: రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రైతులకు రైతు భరోసా కింద రూ. 15,000వేలతోపాటు వడ్లు పండించే రైతులకు క్వింటాల్‌కు రూ.500చొప్పున బోనస్ ఇస్తామని ప్రకటించారు. అయితే ఇటీవల జరిగిన రాష్ట్ర కేబినెట్ సన్నవడ్లకు మాత్రమే రూ.500బోనస్ ఇస్తామని ప్రకటించడం పట్ల పలువురు రైతులు అయోమయా నికి గురవుతున్నారు. దీంతో దొడ్డు వడ్లు సాగుచేసే రైతులు కూడా సన్నవడ్ల సాగుకు శ్రీకారం చుడు తున్నారు. దీంతో సన్నాల సాగు మరింత పెరిగే అవ కాశం ఉన్నది. దొడ్డు వడ్లకు కూడా రూ.500 బోనస్ ఇవ్వాలని రైతులు డిమాండ్ చేస్తున్నా రు. అయితే సాధారణంగా జిల్లాలో వర్షాకాలంలో సన్న వడ్లు, యాసంగిలో దొడ్డువడ్లు సాగుచేసే అవకాశం ఎక్కు వ. ఏ రకం వడ్లకైనా ఇస్తానన్న మాట ప్రకారం రూ.500 బోనస్ ఇవ్వాలని రైతులు పేర్కొంటున్నారు.

పెరగనున్న సన్నరకం సాగు..

వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఇప్పటి వరకు జిల్లా రైతులు వానాకాలంలో సన్నరకం సాగు, యాసంగిలో దొడ్డురకం సాగు చేస్తారు. బోనస్ ప్రక టనతో సన్న రకం వరిసాగు పెరిగి పోనుంది. దొడ్డు రకం సాగు తగ్గిపోనుంది. దొడ్డు రకం వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు మిల్లర్లు, ప్రైవేటు వ్యాపా రులు పెద్దగా ఆసక్తి చూపక పోవడంతో రైతులు తప్పని సరి పరిస్థితుల్లో ప్రభుత్వం ఏర్పా టు చేసే వరిధాన్యం కొనుగోలు కేం ద్రాల్లోనే విక్రయిస్తున్నారు. క్వింటాల్‌కు రూ. 500బోనస్ వచ్చే అవకాశం ఉండడంతో సన్న రకం వైపే రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు.

జిల్లాలో సాగు ఇలా..

జిల్లాలోని 15 మండలాల పరిధిలో రైతులు సాగు చేసే పంటల్లో పత్తిపంట అగ్రస్థానంలో ఉండగా, రెండవ స్థానంలో వరిసాగు ఉంటుంది. వానాకాలం లో సుమారుగా 56వేల ఎకరాల వరకు సాగు చేయ నుండగా, ప్రస్తుత యాసంగిలో 17వేల ఎకరాల్లో సాగు చేశారు. వానాకాలంలో 80శాతం మంది సన్నరకం వడ్లు పండించగా, యాసంగిలో మాత్రం 80 శాతంపైనే రైతులు దొడ్డు రకం సాగు చేశారు. వానాకాలంలో ఉష్ణోగ్రతలు తక్కువగా ఉండడంతో పాటు, సమృద్ధిగా కురిసే వర్షాలతో సన్న రకం ధాన్యంలో నూకశాతం తక్కువగా ఉంటుం ది. యాసంగిలో ఇందుకు భిన్నంగా ఉష్ణోగ్రతలు ఎక్కువ స్థాయిలో ఉండడం, నీటి వనరులు తక్కువగా ఉం డడంతో నూకశాతం ఎక్కువగా ఉంటుంది. వానా కాలంతో పోల్చితే యాసంగిలో సన్నరకం వరి సాగు లో దిగు బడి సైతం తక్కువగా వచ్చే అవకాశం ఉండడంతో దీంతో దొడ్డురకం సాగుకే మొగు చూపుతారు.

అయోమయంలో రైతులు..

రాష్ట్ర ప్రభుత్వం తాజాగా సన్నరకం వడ్లకే రూ.500బోనస్ ఇస్తామని ప్రక టించడంతో వరి సాగుచేసే రైతులు అయోమయానికి గురవుతున్నారు. వానాకాలంలో సన్నరకం ధాన్యానికి తేమశాతంతో పనిలేకుండా గరిష్ఠంగా రూ.3,000, కనిష్ఠంగా రూ.2,300 చెల్లించి ప్రైవేటు వ్యాపారులు కొనుగోలు చేశారు. సన్నరకం ధాన్యాన్నంతా ప్రైవేటుగానే విక్రయిస్తారు. దొడ్డు రకం సాగు చేసిన రైతులు మాత్రమే ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తారు. కొనుగోలు కేంద్రాల్లో 17శాతం లోపు తేమ ఉంటే ఏ గ్రేడ్ రకానికి రూ.2203, సాధారణ రకం ధాన్యానికి రూ. 2183 చెల్లిస్తున్నారు. అయితే బహిరంగ మార్కెట్లో సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం చెల్లించే ధర కంటే ఎక్కువగానే వస్తుండడంతో ప్రైవేటులో విక్రయిస్తు న్నారు. రాష్ట్ర మంత్రివర్గం సన్నరకం ధాన్యానికి రూ.500బోనస్ ఇస్తామని ప్రకటించడంతో వానా కాలంలో రైతులు పండించిన పంట ప్రభుత్వం ఏర్పా టు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తారా లేదా అన్నది.. ప్రైవేటు వ్యాపారులు పెట్టే ధరపైన ఆధారపడి ఉంటుంది.

దొడ్డు వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వాలి..

రంగన్న చౌదరి, రైతు



రాష్ట్ర ప్రభుత్వం కేవలం సన్నవడ్లకు మాత్రమే రూ. 500 బోనస్ ఇస్తామని చెప్పడం సరి కాదు. దొడ్డు వడ్లు సాగు చేసిన రైతులకు కూడా బోనస్ ఇవ్వాలి. నీటి వనరులు తక్కువగా ఉండడంతో జిల్లాలో సన్నరకం వడ్లు అందరూ సాగు చేయడానికి అవకాశం ఉండదు. ప్రభుత్వం పునరాలోచించాలి.

రైతాంగాన్ని మోసం చేయడం సరికాదు..

ధోని శ్రీశైలం, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి



ఎన్నికల ముందు వరిధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వచ్చాక కేవలం సన్నరకం వడ్లకు బోనస్ ఇస్తామనడం రైతాంగాన్ని మోసం చేయడమే. ఇచ్చిన మాట ప్రకారం అన్ని రకాల వడ్లకు రూ.500బోనస్ ఇవ్వడంతో పాటు రైతులకు రైతు భరోసా కింద ఎకరానికి రూ.15వేల చొప్పున 2దఫాలుగా అందజేయాలి.

గ్రూప్-1 పరీక్ష ప్రశాంతంగా జరిగేందుకు కృషి చేయాలి

● కలెక్టర్ వెంకటేష్ దోత్రే



పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, మే 23: జూన్9న జరుగనున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను జిల్లాలో ప్రశాంత వాతావ రణంలో నిర్వహించేందుకు అధికా రులు కృషి చేయాలని కలెక్టర్ వెంక టేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూని యర్ కళాశాలలో ఏర్పాటు చేసిన గ్రూప్-1పరీక్షా కేంద్రాన్ని అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఏఎస్పీ ప్రభా కర్‌రావుతో కలిసి కలెక్టర్ పరిశీ లించారు. ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష నిర్వహణకు జిల్లాలో 13కేంద్రాలను ఏర్పాటు చేయగా 2783మంది అభ్యర్థులు హాజరు కానున్నారని చెప్పారు. ఈపరీక్షా కేంద్రంలో 210మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని అన్నారు. వారికి ఫర్నీచర్, విద్యుత్, తాగునీరు, వసతులను కల్పించాలన్నారు. పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాల ఏర్పాట్లు ఉండేలా చూస్తామ న్నారు. ప్రతి పరీక్షాకేంద్రంవద్ద 144సెక్షన్ ఉంటుంద న్నారు. పరీక్షా కేంద్రానికి మూడు కిలోమీటర్ల పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేస్తు న్నట్లు తెలిపారు. అభ్యర్థులకు యోమెట్రిక్ విధానం ఉంటుందని చెప్పారు. ఈ క్రమంలో సంబంధిత అధి కారులకు వచ్చేనెల 22న శిక్షణ ఇస్తామన్నారు. పరీక్షా కేంద్రాల్లో నియమించబడిన ఇన్విజిలేట ర్లకు విషయపరిజ్ఞానం ఉండా లన్నారు. అభ్యర్థులు ఒకగంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని, ఉదయం 9 గంటలకు పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉంటుందన్నారు. 9.30గంటలకు బయోమెట్రిక్ చెకింగ్‌తో పాటు 10గంటల వరకు ప్రవేశానికి అనుమతి ఉంటుంద న్నారు. 10 దాటిన తరువాత అనుమతిం చరని తెలిపారు. సెల్‌ఫోన్‌తో పాటు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించమని తెలిపారు. కార్యక్రమంలో రీజనల్ కో ఆర్డినే టర్ నర్సింహం, ప్రిన్సిపాల్, సీఐ తదితరులు ఉన్నారు.

డంప్ యార్డును పరిశీలించిన అదనపు కలెక్టర్



డంప్ యార్డును పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి

కాగజ్‌నగర్, మే 23: కాగజ్‌నగర్‌లో తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాయ్స్-1 సమీపంలో ఉన్న డంప్‌యార్డును గురువారం అదనపుకలెక్టర్ దీపక్ తివారి పరిశీలించారు. ఈ సందర్భంగా మైనార్టీ రెసిడెన్షియల్ బాయ్స్-1 ప్రిన్సి పాల్ మీర్ సుజాత్‌అలీ హాష్మి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో డంప్ యార్డు ఉండటంతో చెత్తను తగులబెడుతున్నప్పుడు పొగవచ్చి విద్యార్థులు శ్వాస తీసు కోలేని పరిస్థితి ఉంటోందని తెలిపారు. స్పందించిన అదనపు కలెక్టర్ డంప్ యార్డును తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట మున్సి పల్ కమిషనర్ అంజయ్య, సిబ్బంది ఉన్నారు.

రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు క్రీడాజట్ల ఎంపిక



రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులతో జిల్లా యువజన క్రీడాధికారి రమాదేవి

ఆసిఫాబాద్, మే 23: జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో గురువారం రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు క్రీడాజట్లను ఎంపిక చేశారు. ఈ క్రీడా పోటీలను జిల్లా యువజన క్రీడా అధికారి రమాదేవి, నెట్‌బాల్ అధ్యక్షుడు ఆలీబీన్ అహ్మద్, జిల్లాకార్యదర్శి తిరుపతి ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలన్నారు. ఈ సంద ర్భంగా రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు మెన్, ఉమెన్ క్రీడాజట్లను ఎంపిక చేశారు. కార్యక్రమంలో పీడీ, పీఈటీలు హరీష్, ప్రభాకర్, రాకేష్, గురువేందర్, యోగి, కిరణ్ ప్రసాద్ హాజరయ్యారు.

నేటి నుంచి ఇంటర్ అడ్వాన్సు సప్లిమెంటరీ పరీక్షలు



నెంబర్లు వేస్తున్న సిబ్బంది

ఆసిఫాబాద్, మే 23: జిల్లాలో ఈనెల 24నుంచి వచ్చేనెల 1వతేదీ వరకు జరగనున్న ఇంటర్మీడియట్ అడ్వాన్సు సప్లి మెంటరీ పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పా ట్లు పూర్తిచేశారు. జిల్లాలోమొత్తం 8సెంటర్లు ఏర్పాటుచేయగా ఎనిమిది మంది డిపార్టు మెంట్ ఆఫీసర్‌లను నియమించారు. ప్రశ్న పత్రాల నిర్వహణకోసం కాగజ్‌నగర్, ఆసిఫా బాద్ కేంద్రాల్లో కస్టోడియన్‌లను ఏర్పాటు చేశారు. మాస్‌కాపీయింగ్ జరగకుండా ఫ్లయింగ్‌స్క్వాడ్‌తోపాటు సిట్టింగ్‌స్క్వాడ్ సిబ్బందిని ఏర్పాటుచేశారు. జిల్లాలో మొత్తం 2989మంది విద్యార్థులు హాజరు కానుండగా వీరిలో మొదటిసంవత్సరంలో 1938మంది విద్యార్థులు, ద్వితీయసంవత్సరంలో 1051 మంది విద్యార్థులు ఉన్నారు. గతంలో ఒక్క నిమిషం నిబంధనవర్తించగా ప్రస్తుతం దా నిని తొలగిస్తూ అయిదు నిమిషాలపాటు అనుమతి ఇవ్వనున్నట్లుజిల్లా ఇంటర్మీడి యట్ అధికారి నైతంశంకర్ తెలిపారు.

ప్రకటన

ఐయమూలముగా సమస్త ప్రజలకు తెలియ జేయునది ఏమనగా శ్రీ వదాలు రాంచందర్, తండ్రి : [illegible] వృత్తి : వ్యాపారం, నివాసము : ఇం.నెం. 1-45, [illegible] జిల్లా కొమురంభీం ఆసిఫాబాద్ [illegible] గ్రామ పంచాయతీ ఆసిఫాబాద్ [illegible] సర్వే నెం. 101 [illegible] ఇం.నెం. 1-1-3/58/2 [illegible] 199.88 [illegible] 166.12 [illegible] ఇం.నెం. 2-159/1/A [illegible]

పై [illegible] వదాలు రాంచందర్ గారు [illegible] శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్: కాగజ్‌నగర్ నందు [illegible] (7) రోజులలో [illegible]

ఇట్లు సం/- [illegible], అడ్వకేట్
3-7-852/1, వావిలాలపల్లి, కరీంనగర్.
సెల్ : 9849331558

సదా మీ సేవలో ఆంధ్రజ్యోతి

అ చిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి **చందాదారులు** గా చేరాలనుకుంటున్నారా!

అయితే దిగువ పేర్కొన్న ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితె చాలు మా సిబ్బంది తక్షణం వచ్చి మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు.

పత్రిక పంపిణీలో మీకు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

మంచిర్యాల : 94929 68431
బెల్లంపల్లి : 77806 58811
కుమ్రంభీం ఆసిఫాబాద్ : 84639 54674
C.O : 99854 11276

ఇట్లు : బ్రాంచ్ మేనేజర్



సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

శ్రీరాంపూర్, మే 23: ఎస్అండ్‌పీసీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్‌రావు డిమాండ్ చేశారు. శ్రీరాంపూర్ ఎస్అండ్‌పీసీ కార్యాలయం వద్ద గురువారం సమావేశం ఏర్పా టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్యాలయం ఏరి యాలో డ్యూటీ సమయంలో కార్మికుల డిస్ట్రిబ్యూషన్, రిటైర్డ్ కార్మికుల సన్మానం కోసం రెస్ట్‌హాల్ ఏర్పాటు చేయాలన్నారు. డ్యూటీ పోస్టుల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. గార్డుల రూములు నూతనంగా, విశాలంగా నిర్మించాలన్నారు. పనిఎక్కువగా ఉన్న ప్రాంతంలో ఇద్దరు గార్డులను కేటాయించాలన్నారు. కంప్యూటర్ రూములు, ఏసీలు ఏర్పాటు చేయాలన్నారు. ఎస్అండ్ పీసీగ్రాట్యుటీ సమస్యను వెంటనే పరిష్కరించా లన్నారు. అనంతరం నూతన పిట్ కమిటీని ఎన్నుకున్నారు.

నూతన పిట్ కమిటీ

పిట్ కార్యదర్శిగా ఎండీ గులాం మొయినొద్దీన్, సహాయ కార్యదర్శిగా పోలం శ్రీనివాస్, గౌరవాధ్యక్షుడిగా కెఎస్ చక్రధర్, ప్రచారకార్యదర్శులుగా పూదరి సాంబయ్య, ఎస్ సత్యనారాయణ, ముఖ్య సలహాదారులుగా ఎం అంజనేయులు, కేపీ విజయ్‌కుమార్, షిఫ్ట్ కార్యదర్శులుగా బండ రవీందర్, పాదంరవి, గంజి రాంగోపాల్‌నుఎన్నుకున్నారు. అనంతరం నూతనకమిటీని సీనియర్ రక్షణాధికారి మురళీమోహన్‌కు పరిచయం చేశారు.

కైరిగూడ ఓపెన్ కాస్టులో వాటర్ బాటిల్స్ పంపిణీ

రెబ్బెన, మే 23: కైరిగూడ ఓపెన్ కాస్టులో ప్రాజెక్టు అధికారి సత్యనారా యణ, ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్ పాంటింగ్ గురువారం కార్మికులకు వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో దాహార్తిని తీర్చేందుకు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఎండవే డిమి సోకకుండా ప్రతి ఒక్క కార్మికుడు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకో వాలని కోరారు. కార్యక్రమంలో ఇంజనీర్ వీరన్న, ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి మారం శ్రీనివాస్, సేఫ్టీ అధికారి రాజేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

ఆదాయ పన్ను ఆప్షన్ తేదీని పొడిగించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీతారామయ్య

శ్రీరాంపూర్, మే 23: ఆదాయ పన్ను ఆప్షన్ ఎంచుకునే తేదీని పొడిగించాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వి సీతారామయ్య డిమాండ్ చేశారు. ఆర్కే న్యూటెక్ గనిపై గురువారం నిర్వహించిన గేట్‌మీటింగ్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆప్షన్‌లో పాతపద్ధతి, కొత్తపద్ధతిని ఎంచు కునే అవకాశం కోసం గనులు, విభాగాలపై కార్మికుల నుంచి అంగీకారపత్రం తీసుకో వాల్సి ఉందన్నారు. పైగా ఈవిషయంపై యాజమాన్యం ప్రచారం చేయాల్సి ఉండగా, ఏమాత్రంపట్టించుకోవడంలేదన్నారు. ఇప్పుడు మాత్రం ఆప్షన్ ఎంచుకునే అవకాశం లేదని అధికారులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. దీనివల్ల కార్మికులు ఆదా యపన్ను సమస్యలు ఎదు ర్కొనే అవకాశం ఉంద న్నారు. మరోమారు ఆప్షన్ ఎంపికను పొడిగిం చాల్సిన అవసరం ఉందన్నారు. న్యూటెక్ గని జీవితకాలం పెంచడానికి కృషిచేస్తామని తెలిపారు. కార్య క్రమంలో ఉపప్రధానకార్యదర్శి ముష్కె సమ్మయ్య, బ్రాంచ్‌కార్యదర్శి ఎస్‌కె బాజీసైదా, ఉపాధ్యక్షుడు కొట్టే కిషన్‌రావు, పిట్‌కార్యదర్శి ఆకులలక్ష్మణ్, సంఘం సదానందం, గొల్లపల్లి రాంచందర్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్‌ఖాన్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులను ఆన్‌డ్యూటీగా పరిగణించాలి



వినతిపత్రం అందిస్తున్న సత్తయ్య

శ్రీరాంపూర్, మే 23: పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వహించిన సింగ రేణి ఉద్యోగులకు ఆన్‌డ్యూటీగా పరిగ ణించాలని బీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య పేర్కొన్నారు. ఈ మేరకు డైరెక్టర్(ఆపరేషన్స్అండ్‌పా) ఎన్‌వీకే శ్రీనివాస్‌కు గురువారం ఆయన గోదావరిఖనిలో వినతిపత్రం అందించారు. సింగరేణిపక్షాన పార్లమెంట్ ఎన్నికల్లో క్లరికల్, ఎస్అండ్‌పీసీ సిబ్బందికి విధులు కేటాయించారన్నారు. వారికి ఇతరుల మాదిరిగా ఆన్‌డ్యూటీ సౌకర్యం కల్పించాల్సి ఉండగా, సింగరేణి అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. దీనివల్ల ఉద్యోగుల సంవత్సర హాజరులో, దీపావళి బోనస్, లాభాలవాటా కేటాయింపులో ఆర్థికంగానష్టం కలుగుతోందన్నారు. తక్షణమే వారు నిర్వహించిన విధులకు ఆన్‌డ్యూటీ సౌకర్యం కల్పించి, టీఏ, డీఏ అందించేందుకు సర్క్యులర్ జారీ చేయాలని కోరారు.

ఉద్యోగులపై ఒత్తిడి తగ్గించండి

శ్రీరాంపూర్, మే 23: సింగరేణి యాజమాన్యం ఉద్యోగులపై తీవ్ర ఒత్తిడి చేస్తోందని హెచ్ఎంఎస్ అధ్యక్షుడు రియాజ్‌అహ్మద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడకముందు సంస్థలో 62వేల మంది ఉద్యోగులుంటే నేడు 39వేలకు తగ్గిపోయార న్నారు. అయినా అదే ఉత్సాహంతో సంస్థకు లాభాలు తెచ్చిపెడు తుంటే, యాజమాన్యం బొగ్గు ఉత్పత్తి లక్ష్యసాధనకు మరింత ఒత్తిడి చేయడం సరికాదన్నారు. ఈ తరుణం లోనే ఎస్‌టీపీపీ యువఇంజనీర్ కిరీటి ఆత్మహత్యకు పాల్పడినట్లు చెప్పారు. ఆసమస్యను పక్కదారి పట్టిం చేందుకు సింగరేణి డైరెక్టర్లు ముగ్గురు గోదావరిఖనిలో సింగరేణి పంచవర్ష ప్రణాళిక అని ప్రెస్‌మీట్‌లో చెప్పడం సిగ్గుచేటన్నారు. 100మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలని లక్ష్యం ఏర్పాటు చేయడం బాగానే ఉందని, మరి నూతన ఉద్యోగాల మాటేమిటని ఆయన ప్రశ్నించారు. నూతన ఉద్యోగాలు కల్పించి, ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగులపై ఒత్తిడి తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు.